రైతులపై లంచం పడగ

ఒక్కరోజే ఏసీబీకి పట్టుబడ్డ ముగ్గురు అధికారులు

- మెదక్ జిల్లా నర్సాపూర్‌లో వ్యవసాయాధికారి
- భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలో డిస్కమ్ ఏఈ
- నల్లగొండ జిల్లా చింతపల్లిలో ట్రాన్స్‌కో ఉద్యోగి
- అన్నీ రైతుల నుంచి లంచం తీసుకొన్న ఘటనలే

రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన డిస్కమ్ ఏఈ శరత్

నర్సాపూర్, అశ్వారావుపేట, మాల్, మే 16: అంత కుమునుపు ఎండిన పంటలు.. మొన్న అకాల వర్షం.. నిన్న అందని సర్కారు సాయం.. ఇలా రైతులపై ఒక్కో సమస్య బుసలు కొట్టగా, ఇప్పుడు లంచం కూడా పడగ విప్పింది. గురువారం ఒక్కరోజే ముగ్గురు అధికారులు లంచం తీసుకొంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మెదక్ జిల్లాలో ఓ వ్యవసాయాధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో డిస్కమ్ ఏఈ, నల్లగొండ జిల్లా చింతపల్లిలో ఆర్టిజన్ గ్రేడ్-2 ఉద్యోగి.. రైతుల వద్ద లంచం తీసుకొంటూ అడ్డంగా దొరికారు. మెదక్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ కే సుదర్శన్ వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం సాలూరాక్యాంప్‌కు చెందిన రైతు వంగా నరేశ్ దరఖాస్తును ప్రాసెస్ చేయడానికి, ట్రేడ్ లైసెన్స్ జారీ కోసం.. శివశక్తి ఆగ్రో ఏజెన్సీస్ నర్సాపూర్ పేరుతో ఫార్వర్డ్ చేయటానికి ఏవో అనిల్‌కుమార్‌ను సంప్రదించాడు. దీనికి ఏవో లంచం డిమాండ్ చేయటంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడు ఏవోకు రూ.30 వేలు ఇస్తుండగా గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మరో ఘటనలో ఏపీలోని జంగారెడ్డిగూడెంనికి చెందిన కొనకళ్ల జనార్దన్‌రావుకు అశ్వారావుపేట మండలం మద్దికొండలో ఐదెకరాల వ్యవసాయ భూమి ఉన్నది. ఆ భూమికి విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌తోపాటు కనెక్షన్ కోసం జనార్దన్‌రావు కుమారుడు ఆదిత్య.. అశ్వారావుపేట డిస్కమ్ ఏఈ శరత్‌ను సంప్రదించాడు. ఆయన సూచన మేరకు మీ సేవ కేంద్రంలో నెల క్రితం దరఖాస్తు చేసుకున్నాడు. ఇందుకయ్యే ఖర్చు రూ.1.81 లక్షల ఎస్టిమేషన్ రుసుమును కూడా డీడీ రూపంలో చెల్లించాడు. ఈ క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణం, విద్యుత్ కనెక్షన్ కోసం మరో రూ.లక్ష ఇవ్వాలని శరత్ లంచం డిమాండ్ చేయటంతో బాధితుడు ఏసీబీని సంప్రదించాడు. దీంతో లక్ష్మీతులసి పేపర్‌మిల్లు సమీపంలో ఆదిత్య నుంచి ఏఈ శరత్ రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇంకో ఘటనలో నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లికి చెందిన రైతు సూర్యనారాయణ తన వ్యవసాయ బావికి, ఇంటికి విద్యుత్తు కనెక్షన్ కోసం 2022లో డీడీలు కట్టాడు. విద్యుత్తు సిబ్బంది ఇంటికి మీటర్ పెట్టి, పొలంలో స్తంభాలు నాటారు కానీ విద్యుత్తు కనెక్షన్ ఇవ్వలేదు. కనెక్షన్ కోసం ఏడాదిగా కరెంట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నాడు. లైన్ వేసి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే రూ.50 వేలు లంచం ఇవ్వాలని ఆర్టిజన్ ఉద్యోగి వేణుకుమార్ డిమాండ్ చేశాడు. దాంతో రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారు చెప్పిన ప్రకారం మొదటి విడతగా రూ.20 వేలు ఇచ్చేందుకు ఉద్యోగి వేణుకుమార్‌తో ఒప్పందం చేసుకున్నాడు. గురువారం చింతపల్లిలోని సాయిబాబా ఆలయం వద్ద రైతు నుంచి ఆ ఉద్యోగి రూ.20 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెండ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని, కేసు నమోదు చేశారు.

ఏసీబీ అధికారులకు పట్టుబడిన ట్రాన్స్‌కో ఆర్టిజన్ వేణుకుమార్

ఏసీబీకి చిక్కిన నర్సాపూర్ మండల వ్యవసాయాధికారి అనిల్

చెరువులో పోసిన మట్టి తొలగింపు

శంషాబాద్ రూరల్, మే 16 : 'మట్టిపోసి .. రోడ్డువేసి .. చెరువుకు స్కెచ్' అనే వార్త గురువారం నమస్తే తెలంగాణలో ప్రచురితం కాగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించారు. గురువారం చెరువును పరిశీలించి, చెరువులో మట్టివేసిన వ్యక్తిచేతనే ఆ మట్టిని తొలగింపజేశారు. ఈ సందర్భంగా శంషాబాద్ తహసీల్దార్ నాగమణి, ఇరిగేషన్ ఏఈ మౌనిక మాట్లాడుతూ శంషాబాద్ మండలం నర్కూడ రెవెన్యూ పరిధిలోని సుంతరోని చెరువులో మట్టిపోసిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చెరువు మధ్యలో పోసిన మట్టిని తొలగిస్తున్న అధికారులు

15 రోజుల్లో ధాన్యం తరలిస్తాం

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

చిలిపిచెడ్, మే 16: మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం చిట్కుల్ గ్రామంలో తూకం వేసిన ధాన్యం బస్తాలు తరలించాలని రైతులు బుధవారం మెదక్-సంగారెడ్డి రోడ్డుపై రాస్తారోకో చేసిన సంగతి తెలిసిందే. 'గుండె మండిన రైతు.. అండగా బీఆర్ఎస్' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో గురువారం ప్రచురితమైన కథనానికి మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు స్పందించారు. చిట్కుల్‌లోని సోమక్కపేట పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి ధాన్యం సేకరణపై వివరాలు సేకరించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. 15 రోజుల్లో ధాన్యం తరలిస్తామని భరోసా ఇచ్చారు.

వీసీల నియామకాల్లో సామాజిక న్యాయం పాటించాలి

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ) : వీసీల నియామకాల్లో సామాజిక న్యాయం పాటించాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకాలు వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కార్పొరేషన్ పోస్టుల నియామకాల్లో ఎక్కడా కాంగ్రెస్ సామాజిక న్యాయం పాటించలేదని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వీసీల నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలు చదువుకునే విశ్వవిద్యాలయాలను మళ్లీ దేశముఖ్ యూనివర్సిటీలుగా మార్చవద్దని సూచించారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ -11.00, 2.00, 6.00, 9.00

సెన్సేషన్ సినిమా-ఖైరతాబాద్ - 11.45 AM, 6.15 PM

PVR ఆర్.కె-బంజారాహిల్స్ 5.00,10.30PM | PVR పింక్సిటీమాల్-పంజాగుట్ట 4.35,10.45PM | PVR ఇన్‌ఆర్బిటమాల్-మాదాపూర్ 5.45,10.10PM | PVR నెక్స్ట్ మాల్-కూకట్‌పల్లి 2.30,11.00PM | PVR గలేరియా-పంజాగుట్ట 5.15,10.45PM | PVR పీవీఆర్-ఎర్రమంజిల్ 2.30,10.25PM | PVR పీవీఆర్-మూసారంబాగ్ 5.45,10.10PM | PVR ప్రెస్టిజ్ ప్లెమ్-గచ్చిబౌలి 2.50,10.55PM | PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 2.10,11.00PM | PVR ఎస్2 ఎ/సి-మల్లాపూర్ 5.05,9.45PM | INOX ఐనాక్స్-బంజారాహిల్స్ 2.05,7.05PM | INOX జీ.ఎస్.ఎమ్-మలినాగూడ 11.15,7.45PM | INOX ఎం.పీ.మాల్-కాచిగూడ 11.00,10.50PM | INOX సత్యనెక్లెస్‌మాల్-కూకట్‌పల్లి 11.40,8.05PM | INOX అశోక ఎ/సి-వైజంక్షన్ 11.00,8.15PM | AMR ఎఎంఆర్-మౌలాలి 3.00,8.15PM | MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 5.00,10.00PM | MOVIETIME స్కైమాల్-సనత్‌నగర్ 4.15,9.20PM | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,3.15,11.00 PM | Cinepolis లులు మాల్-కూకట్‌పల్లి 11.00,5.05 PM | Cinepolis CCPL-మల్కాజ్‌గిరి 11.45,8.00 PM | Cinepolis మంత్రామాల్-అత్తాపూర్ 2.15,7.55PM | Cinepolis శుభ్ ఎ/సి-శాలిబండ 11.00,8.05PM | మిరాజ్ సినిమాస్-దిల్‌సుఖ్‌నగర్ 4.10,9.40PM | మిరాజ్ సినిమాస్-ఇబ్రహీంపట్నం 4.30,10.20PM | మిరాజ్ సినిమాస్-చంద్రాయణగుట్ట 5.30,10.30PM | రాఘవేంద్ర-మల్కాజ్‌గిరి 5.10,7.50PM | లక్ష్మీపరమేశ్వరి-మియాపూర్ 4.40,9.40PM | సిపీ స్క్వేర్ -ఉప్పల్ 11.00,1.50,10.25 PM | టీవోలి-సికింద్రాబాద్ 11.30,4.50PM | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 4.50,10.35PM | ఎఎంబి ఎ/సి-గచ్చిబౌలి 1.50,7.30PM | సినీప్లానెట్ ఎ/సి-కొంపల్లి 1.45,10.20PM | ఎంక్యూబ్-అత్తాపూర్ 1.50,10.35PM | లక్ష్మీకళ-మూసాపేట్11.35,6.30PM | సినీమార్క్-ఎన్.పురం 1.25,10.25PM | దక్షిణమూర్తి-కాప్రా 1.50, 10.20 PM | జెపీ ఎ/సి-చందానగర్ 1.40,10.25PM | విజయలక్ష్మి-ఎల్‌బీనగర్4.45, 10.30 PM | ఎం.జె.ఆర్-నారపల్లి 1.45, 10.45 PM | షా కాంప్లెక్స్-చింతల్ 6.15, 9.30 PM | జీపీఆర్-కూకట్‌పల్లి 4.15,10.15PM

ఉషా ప్రసాద్-నిజామాబాద్, పివిఆర్-నిజామాబాద్, పివిఆర్-ఆర్మూర్, ఎవిడి-మహబూబ్‌నగర్, SVC జెమిని-మంచిర్యాల తిరుమల-సూర్యాపేట, విట్రోస్-మిర్యాలగూడ, SVC -గద్వాల్, పివిఆర్-రాయచూర్ MYTHRI MOVIE DISTRIBUTORS LLP

లాసెట్‌కు పెరిగిన దరఖాస్తులు

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ లా కోర్సుతో పాటు మూడేండ్ల లా కోర్సులకు గత ఏడాది కంటే ఈ సారి భారీ గా దరఖాస్తులొచ్చాయి. దీంతో జూన్ 3న రెండు విడతలకు బదులుగా మూడు విడతలుగా పరీక్షలు నిర్వహించనున్నట్టు సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బీ విజయలక్ష్మి తెలిపారు. ప్రతి సెషన్ కూడా గంటన్నర పాటు నిర్వహిస్తామన్నారు. లాసెట్ పరీక్షలు గ తంలో మాదిరిగా కంప్యూటర్ బేస్డ్ ఆన్‌లైన్ టెస్ట్ (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నట్టు గురువారం ప్రకటన విడుదల చేశారు. లాసెట్, పీజీలాసెట్‌కు రూ.2000 ఆలస్య రుసుముతో ఈనెల 20వరకు దరఖాస్తుకు గడువు ఉందన్నారు. లాసెట్, పీజీలాసెట్‌తో కలిపి మొత్తం 49,671 దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా స్వీకరించినట్టు సెట్ కన్వీనర్ తెలిపారు. గతేడాది కంటే ఈ సారి 5,967 మంది అభ్యర్థులు అధికంగా దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పారు.

వేతన వ్యత్యాసం తగ్గించండి: ఎస్జీటీ

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ), స్కూల్ అసిస్టెంట్ల మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని పీఆర్‌సీకి ఎస్‌జీటీ ఫోరం విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో రెండో వేతన సవరణ సంఘం ఆహ్వానం మేరకు గురువారం బీఆర్‌కే భవన్‌లో నిర్వహించిన సమావేశానికి ఎస్జీటీ ఫోరం సభ్యులు హాజరయ్యారు. ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ వేతన వ్యత్యాసం, బేసిక్ పే చెల్లింపు, సీపీఎస్ రద్దు , 51 శాతం ఫిట్‌మెంట్ తదితర అంశాలపై పీఆర్‌సీకి విజ్ఞప్తి చేశామని ఫోరం సభ్యులు తెలిపారు.

'పండితుల అప్‌గ్రేడేషన్‌ను వేగవంతం చేయండి'

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకుని భాషా పండితుల అప్‌గ్రేడేషన్ (పదోన్నతుల) షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యూపీపీ-టీఎస్) కోరింది. గురువారం ముఖ్య కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందచేశామని సంఘం రాష్ట్ర నాయకులు జగదీశ్, నర్సింహులు తెలిపారు.

పీఈసెట్ రిజిస్ట్రేషన్లకు గడువు పొడిగింపు

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్-2024కు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆన్‌లైన్ దరఖాస్తును ఈ నెల 25 వరకు పొడిగించినట్టు సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజేశ్‌కుమార్ గురువారం తెలిపారు. ఇంటర్ సెకండియర్ పరీక్షలు రాసిన, వారు, ఇంటర్ పూర్తిచేసిన వారు, డిగ్రీ ఫైనల్ సెమిస్టర్ పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.

ఇక్ఫాయ్ విద్యార్థినిపై యాసిడ్ దాడి?

- తీవ్ర గాయాలతో దవాఖానలో బాధితురాలు
- వేడినీళ్లు శరీరంపై పోసుకోవడంవల్లే గాయాలు అంటున్న పోలీసులు, యాజమాన్యం

ఇక్ఫాయి కళాశాలలో తీవ్రంగా గాయపడిన లా విద్యార్థిని

షాబాద్, మే 16: హైదరాబాద్ పరిసరాల్లోని శంకర్‌పల్లి మండలం దొంతన్‌పల్లిలోని ఇక్ఫాయ్ యూనివర్సిటీలో న్యాయవిద్య చివరి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని యాసిడ్ దాడికి గురైనట్టు అనుమానాలు తలెత్తుతున్నాయి. తీవ్రంగా కాలిన గాయాలతో ఆమె ఓ ప్రైవేట్ దవాఖానలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నది. అయితే.. అది యాసిడ్ దాడి కాదని, వేడినీళ్లు ఒంటి మీద పోసుకోవడం వల్లే బాధితురాలికి గాయాలయ్యాయని పోలీసులు, కాలేజీ యాజమాన్యం చెప్తున్నది. మోకిల పోలీసుల వివరాల ప్రకారం.. బుధవారం రాత్రి స్నానం చేసేందుకు వెళ్లిన బాధితురాలు బకెట్‌లో వేడినీళ్లను గమనించకుండా ఒంటిపై పోసుకొన్నది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. తోటి విద్యార్థులు ఆమెను దగ్గరలోని దవాఖానకు తరలించి, తల్లిదండ్రులకు సమాచార మిచ్చారు. విషయం తెలుసుకొన్న పోలీసులు కాలేజీకి వెళ్లి విద్యార్థులను విచారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

యాసిడ్ దాడిగా అనుమానం!

వేడినీళ్లు పడితే అంతగా గాయపడే అవకాశం లేదని, విద్యార్థిని ఒంటిపై గాయాలను బట్టి యాసిడ్ దాడికి గురైనట్టు అనుమానిస్తున్నారు. నీటిలో యాసిడ్ కలవటం వల్లే గాయాలైనట్టు అనుమానిస్తున్నారు.

జపాన్ పర్యటనకు అల్ఫోర్స్ విద్యార్థిని

జాతీయస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్‌లో అద్భుతప్రదర్శన

పూజశ్రీని అభినందిస్తున్న అల్ఫోర్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

సుల్తానాబాద్, మే 16: జాతీయస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన ఎం పూజశ్రీ జపాన్‌లో జరిగే అంతర్జాతీయ ప్రదర్శనకు ఎంపికైంది. గురువారం అల్ఫోర్స్ ముఖ్య కార్యాలయంలో విద్యార్థినిని విద్యాసంస్థల అధినేత వీ నరేందర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన పూజశ్రీ సుల్తానాబాద్ అల్ఫోర్స్ పాఠశాలలో ఇటీవలే పదోతరగతి పూర్తి చేసిందని పేర్కొన్నారు. గతంలో జాతీయస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్‌లో వీల్ ఆక్సిల్ కెమెరాపై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిందని తెలిపారు. దీంతో ఈ నెల 19 నుంచి 25 వరకు జపాన్‌లోని సకురాలో జరిగే అంతర్జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ వేడుకల్లో పాల్గొనన్నదని వివరించారు. పూజశ్రీ అంతర్జాతీయ స్థాయిలోనూ అద్భుత ప్రదర్శన చేసి దేశానికి, రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఉపాధ్యాయుల బదిలీలకు సర్కారు అంగీకారం

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, బదిలీ అయిన వారి రిలీవ్‌కు షెడ్యూల్ విడుదల చేయడానికి ప్రభుత్వం అంగీకారం తెలిపిందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ), ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నేతృత్వంలో ప్రతినిధుల బృందం సీఎంను కలిసి పాఠశాలల పునః ప్రారంభానికి ముందే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరామని పేర్కొన్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శితో చర్చించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సీఎం ఫోన్ ద్వారా ఆదేశించారని తెలిపారు. తర్వాత సచివాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంను కలిసి చర్చించినట్టు తెలిపారు. తమ ప్రతిపాదనలకు కార్యదర్శి అంగీకారం తెలిపారని, ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేస్తామన్నారని తెలిపారు. సీఎం సూచన మేరకు సబంధిత శాఖల అధికారులతో చర్చిస్తానని తెలిపారని పేర్కొన్నారు. ఢిల్లీ మాడల్‌ను తెలంగాణలో అమలు జరపాలన్న తమ వినతి మేరకు ఉపాధ్యాయ సంఘాల నేతలను పాఠశాలల సందర్శనకు ఢిల్లీ తీసుకెళ్లే ఆలోచన ఉందని తెలిపారని పేర్కొన్నారు. సమావేశంలో యూఎస్పీసీ, జాక్టో నాయకులు కే జంగయ్య, వై అశోక్ కుమార్, టీ లింగారెడ్డి, సదానందంగౌడ్ పాల్గొన్నారు.

విద్యాశాఖ ఉన్నతాధికారులపై చర్య తీసుకోవాలి: పీఆర్‌టీయూటీఎస్

టెట్ విషయంలో సరైన సమాచారాన్ని అందించకుండా ఉపాధ్యాయులను గందరగోళానికి గురిచేసిన పాఠశాల విద్యా కమిషనర్ దేవసేన, అదనపు సంచాలకులు లింగయ్యపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూటీఎస్ డిమాండ్ చేసింది. కార్యాలయంలో అందుబాటులో ఉండకుండా ఉపాధ్యాయ సమస్యలను పట్టించుకోకుండా పలు అక్రమాలకు పాల్పడిన వీరిపై విచారణ చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని గురువారం విద్యాశాఖ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను ఆ సంఘం నేతలు కోరారు. గతంలో నిలిచిపోయిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ కోరారు.

విప్లవాన్ని అణచివేసేందుకే ఆపరేషన్ 'కగార్'

- అవన్నీ బూటకపు ఎన్‌కౌంటర్లే
- మావోయిస్టు నేత ఆజాద్ పేరుతో లేఖ విడుదల

కొత్తగూడెం క్రైం, మే 16: విప్లవాన్ని అణచివేసేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ 'కగార్'ను చేపట్టాయని, ఇటీవల జరుగుతున్న ఎన్‌కౌంటర్లన్నీ బూటకపు ఎన్‌కౌంటర్లేనని మావోయిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు(బీకే-ఏఎస్ఆర్) డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరుతో గురువారం ఓ లేఖను విడుదల చేశారు. ఇందులో భాగంగానే గ్రామాలపై దాడులు, మహిళలపై అత్యాచారాలు చేస్తూ బూటకపు ఎన్‌కౌంటర్లను నిజమైన ఎన్‌కౌంటర్లుగా చిత్రీకరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. మూడున్నర నెలల కాలంలో భద్రతా బలగాలు 103 మందిని పొట్టనబెట్టుకున్నాయని, వారిలో 60 మంది ఆదివాసీ మహిళలు, పిల్లలు, వృద్ధులు ఉన్నట్టు పేర్కొన్నారు. 2024 చివరి నాటికి మావోయిస్టు పార్టీని మట్టుబెడతామని హోం మంత్రి అమిత్ షా కొన్ని నెలల క్రితమే ప్రతినబూనారని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేండ్లుగా దేశాన్ని శాసిస్తూ.. కోర్టులు, జైళ్లు, సెబీ వంటి సంస్థలు, ఉపా వంటి చట్టాలను తీసుకొచ్చి హక్కుల కోసం ఉద్యమించే ప్రజలను, విప్లవోద్యమ పోరాటాలను అణచివేస్తున్నదని లేఖలో పేర్కొన్నారు.

BLOCKBUSTER... విజయవంతమైన 2వ వారం

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.15, 9.00

PVR ఆర్.కె-బంజారాహిల్స్ 7.35 | PVR పింక్సిటీమాల్ - పంజాగుట్ట 2.00 | PVR ఇన్‌ఆర్బిటమాల్ - మాదాపూర్ 1.30 | PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 11.35, 8.05. 10.50 PM | PVR గలేరియా - పంజాగుట్ట 7.45 | PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 4.55 | PVR పీవీఆర్ - మూసారంబాగ్ 1.10 | PVR ప్రెస్టిజ్ ప్లెమ్ - గచ్చిబౌలి 8.00 | PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 2.40 | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 6.50 | Cinepolis లులు మాల్-కూకట్‌పల్లి 7.10 | Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 2.15, 10.30 PM | Cinepolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 10.40, 5.05. 10.25 PM | Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.30, 10.30 PM | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.30 | INOX జీ.ఎస్.ఎమ్ - మలినాగూడ 7.55 | INOX ఎం.పీ.మాల్-కాచిగూడ 1.50 | INOX సత్యనెక్లెస్ మాల్ - కూకట్‌పల్లి 1.35 | INOX అశోక ఎ/సి-వై.జంక్షన్ 7.45 | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 1.25 | మిరాజ్ సినిమాస్ - ఐడీఎల్ 1.50 | మిరాజ్ సినిమాస్-చంద్రాయణగుట్ట 1.50 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.10 | లక్ష్మీపరమేశ్వరి - మియాపూర్ 1.50 | AMR ఎఎంఆర్ - మౌలాలి 11.30, 5.15, 10.45 PM | AMB ఎఎంబి-గచ్చిబౌలి 4.40 | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00, 4.15 PM | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 11.00, 6.45 PM | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.00, 4.30 PM | ఎఎఎ-అమీర్‌పేట్ 1.45 | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 7.35 | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 2.15, 10.30 PM | సినీప్లానెట్ఎ/సి-కొంపల్లి 7.30 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15PM | ఎంక్యూబ్-అత్తాపూర్ 7.35 | ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.15, 8.20, 10.45 PM | జెపీ ఎ/సి-చందానగర్ 10.35 | ఎం.జె.ఆర్ - నారపల్లి 4.40 | లక్ష్మీకళ-మూసాపేట్ 6.35 | జీపీఆర్ - కూకట్‌పల్లి 10.15, 1.45, 10.45PM

వెంకటేశ్వర ఎ/సి-కరీంనగర్, పివిఎస్ సినీప్లెక్స్-నల్గొండ, మ్యూజిఅశోక ఎ/సి - గోదావరిఖని, వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల, MYTHRI లక్ష్మీ - మహబూబాబాద్, నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి, శ్రీనివాస ఎ/సి - పుబజార్‌నగర్, ఎఎంఆర్ విజయభాస్కర్ - భద్రాచలం, కిన్నెర-కోరుట్ల, వెంకటరమణ - నిర్మల్, పూర్ కాగజ్‌నగర్, కమల 70 ఎ/సి - బైంసా, పద్మ కళామందిర్ ఎ/సి - జనగాం, చంద్రహాస్ ఎ/సి - గంగావతి, SVC సినిమాస్ ఎ/సి - గద్వాల్, విట్రోస్ మల్టీప్లెక్స్ - మిర్యాలగూడ, శ్రీనివాస - జగిత్యాల MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 3వ వారం

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 2.00, 6.00, 9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మహాలక్ష్మి- కొత్తపేట 2.30,6.15,9.45

సెన్సేషన్ సినిమా-ఖైరతాబాద్ - 3.00 PM (ఒక్క షో)

ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.15,8.35 PM | PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.25PM | PVR పింక్సిటీమాల్ - పంజాగుట్ట 4.55PM | PVR ఇన్‌ఆర్బిటమాల్ - మాదాపూర్ 4.50PM | PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 10.50PM | PVR గలేరియా - పంజాగుట్ట 4.50PM | PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 5.50PM | PVR పీవీఆర్ - మూసారంబాగ్ 4.50PM | PVR ప్రెస్టిజ్ ప్లెమ్ - గచ్చిబౌలి 4.30PM | PV